ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 11 డిసెంబరు, 2024 | పేజీలు : 07

## కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వే డివిజన్, ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/కాజీపేట :** కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఢిల్లీలో మంగళవారం ఎంపీ వద్దిరాజ్ రవి చంద్ర, ఇతర నాయకులతో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కలిసారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని దాస్యం వినయ్ భాస్కర్ శాలువా తో సత్కరించి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వే డివిజన్, ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారుచిరు వ్యాపారులకు వెండింగ్ జోన్లు కట్టించాలని, బోడగుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణంలో ఉన్న ఫాతిమా బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా రైల్వే శాఖ చర్యలు ఉండాలని కోరారు. రైల్వే సమన్వయం, ఇతర సహకారం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో 47 కార్పొరేటర్ సంకు నర్సింగ్, సీనియర్ నాయకులు నార్ల గిరి రమేష్, కోండ్ర శంకర్, దువ్వ కనకరాజు, బరిగెల వినయ్, గబ్బెట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో సిఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సమన్వయంతో సిఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో క్రీడశాఖ, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి సిఎం కప్ క్రీడలపై నిర్వహణపై చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ క్రీడకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామపంచాయతీ స్థాయి కబడ్డి, ఖోఖో, వాలీబాల్ క్రీడపోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 10 నుండి 12వరకు మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలను నిర్దేశించిన విధులను సమన్వయంతో నిర్వహించాలన్నారు. క్రీడకారులకు అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డిసిపిమల్లారెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా క్రీడల అధికారి జైదేవ్ ఆర్య, డిపిఓ దేవకిదేవి, సిఈఓ రమేశ్, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డిఎస్‌డిఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

*** ప్రజావాణి సమస్యలను సత్వరం పరిష్కరించాలి-కలెక్టర్**

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి ఆర్జీదారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్‌తో కలసి ప్రజాసమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిపై ఏంతో నమ్మకంతో ఏన్నో వ్యయ ప్రయాసాలకు నోర్చి ప్రజలు వస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. ప్రజావాణిలో భూ సం బంధిత, ఆసరా పించన్లు, 36 దరఖాస్తులు స్వీకరించారు.

## నాటి కృషి ఫలితమే గౌరెల్లి ప్రాజెక్టు




**ప్రజాపక్షం/హుస్నాబాద్:** మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంను (అప్పటి ఇందుర్తి ) నియోజకవర్గం అభివృద్ధి కోసం వైస్ ఎస్ రాజశేఖర్‌రెడి ఈ ప్రాంతంలో పాదయాత్ర చేసిన సమయంలో ఈ ప్రాంతం ప్రజల చిరకాల వాంచ్ఛ అయిన గౌరవెల్లి .గండిపెల్లి ప్రాజెక్టుల (వరద) కాల్వల నిర్మాణంలో కోసం మేము కలిసి కృషి చేశామని అయన కృషి ఫలితమే నేటి గౌరవెల్ల ప్రాజెక్టునిర్మాణానం జరిగిందని ఈ ప్రాంతాప్రజలు మరువబోరని సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న(వెంకటేశ్వర్లు) విగ్రహా అవిస్కరణ కార్యక్రమానికి అయన హజరై మాట్లాడుతూ రాజకీయంగా ఎన్నో ఓడుదోడుకుల మధ్య అనేక రాజకీయాల వైరుధ్యల మధ్య అభివృద్ధికి కోసం కృషి చేశామని అన్నారు. బొమ్మ వెంకన్న అధ్వర్యంలోనే హుస్నాబాద్ లో డిగ్రీ కాలేజి, శవపంచానా పరీక్ష కేంద్రం, ప్రభుత్వ అసుపత్రి అభివృది చేశామని పేర్కొన్నారు. నాటి నుండి నేటి రాజకీయాల వరకు మిత్రపక్షాలుగానే కొనసాగుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నమని దీనిలో బాగంగానే నేటి హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభకర్ గౌడుతో ఈ ప్రాంతాం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోపు తెలియజేయాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 210 గ్రామ పంచాయతీలు, 1986 వార్డులు ఉండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1986 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు.ఈ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12 వ తేదీలోపు తెలుపవచ్చని, 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీఓలు నిర్వహించే సమావేశం లోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని, జిల్లా పాలనాధికారి ఆమోదం అనంతరం ఈ నెల 17న అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించబడుతుందని అన్నారు.ఈ సమావేశంలో డీపీఓ లక్ష్మి రమాకాంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ శ్రీనివాస్, బి.జె.పి. నిశాంత్, ఎ.ఐ. ఎం.ఐ.ఎం. సుభాని, వైఎస్ఆర్ సిపి. రజినీకాంత్, టి.డి.పి శ్యామ్, సి.పి.ఎం. వెంకట్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** స్థానిక సంస్థల ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో మంగళవారం జిల్లా ఎన్నికల అదికారి కలెక్టర్ క్రాంతి వల్లూరి సమావేశం నిర్వహించారు. ఒక పోలింగ్ కేంద్రాల్లో 650 మంది ఓటర్ల కంటే అదికంగా ఉంటే మరో పోలీంగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు రెవన్యూ డివిజన్ల పరిధిలో ప్రస్తుతం 647 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా ఏర్పాటైన మరో 11 గ్రామ పంచాయతీ కలుపుకొని మొత్తం 658 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల పరిదిలో పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేసి భవనాలు, ప్రభుత్వ భవనాలు ఉండేలా చూడాలని ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ భవనాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరుకు రెండు కిలోమీటర్లు లోపు పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేసిన ముసాయిదా పోలింగ్ స్టేషన్‌లో జబితా ఓటరు జాబితాల అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేది తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిదులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ జాబితా రూపొందించిన ఈ నెల 7వ తేదిన జిల్లాలోని అన్ని మండలాలను గ్రామ పంచాయతీలో ముసాయిదా జాబితా ప్రచురించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు 658 మొత్తం వార్డులు 5718 గాను 5732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు 4,23,629, స్త్రీ ఓటర్లు 4,27,739 ఇతరులు 52 మంది మొత్తం ఓటర్లు 8,51,420 మంది ఓటు హక్కును వినియోగించుకునేలా ముసాయిదా ఓటరర్‌జాబితా రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల 12వ తేదిన అన్ని ఎంపిడో కార్యాలయాల్లో ఆయా మండలాల కు చెందిన రాజీకీయ పార్టీల నాయకులతో ఎంపిడిఓలు నిర్వహించే సమావేశంలో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేది పరిష్కరించనున్న జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం 17 వ తేదిన అన్ని మండలాలుగ్రామ పంచాయతీలలో తుది జాబితా ప్రచురించనున్న తెలిపారు. ఈ సమావేశంల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డిపిఓ సాయిబాబా కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా (మార్క్సిస్ట్) అహ్మద్ మాణిక్, ఇండియా నేషనల్ కాంగ్రెస్ షేక్ తాహెర్, పాషా, మహమ్మద్‌యాకుబ్ అలీ ,అల్ ఇండియా మజీల్స్ మల్లి కార్జున్ బారత రాష్ట్ర సమితి ,వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని మండల ప్రత్యేక అదికారి డాక్టర్ రాధా కిషన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో సీఎం కప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు అనేక లాభాలు ఉన్నాయని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, పరుగుపందెం క్రీడలను నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలను జిల్లాస్థాయికి పంపిండచం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ప్రధాపాధ్యాయురాలు శరోని, గ్రామ ప్రత్యేకాధికారి డా. సారంగపాణి, పంచాయితి కార్యదర్శి ప్రశాంత్, డి హరిత, మండల ఎస్‌జీఎఫ్‌ఐ సెక్రటరీ సాయికుమార్, శ్రీధర్, పీఈటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి ఫోటోకు పాలభిషేకం

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** తెలంగాణ అస్థిత్వానికి వ్యతిరెకంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచన విధానానికి నిరసనగా మండలకేంద్రంలో బిఅర్‌ఎస్ పార్టీ అద్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అవరణంలో తెలంగాణ తల్లి పోటోకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యాక్షులు దర్మారపు వేణు, మాజి ఎంపిపి వల్లాద్రి ఉమ మల్లరెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# వారసత్వ భూమిని తండ్రి పేరుపై మార్పు



**ప్రజాపక్షం/రేగోడ్:** వారసత్వగా వస్తున్న భూమిని కొడుకు పేరు నుంచి తండ్రి పేరు పై మార్చు పాస్ బుక్ జీరాక్స్ అందజేశామని తాసిల్దార్ నరేష్ మంగళ వారం తాలిపారు ఆయన కథనం ప్రకారం రేగోడ్ గ్రామానికి చెందిన సంగమేశ్వర్ రెడ్డి జనవరిలో మెదక్ ఆర్డిఓ కలెక్టర్కు తన కుమారుడు మైపాల్ రెడ్డి యోగక్షేమాలు చూసుకోవడం లేదని అతని పై ఉన్న భూమిని తన పై మార్చాలంటూ ఆర్డిఓ పెట్టుకున్నారు ఇట్టి పరిశీలించిన జిల్లా అధికారులు మైపాల్ రెడ్డి పై ఉన్న ఎక్కర్ మూడుగంటల భూమిని తండ్రి సంగమేశ్వర్ రెడి పేరు మీద బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు వృద్దాప్యంలో ఉన్నవారిని వారసులే బాగోవులు చూసుకోవాలని తాసిల్దార్ నరేష్ అన్నారు

# సిఎం కప్ క్రీడలు ప్రారంభించిన అధికారులు

**ప్రజాపక్షం/రేగోడ్:** సిఎం కప్ క్రిడలును రేగోడు హైస్కూల్ గ్రౌండ్ లో మంగళవారం రైకోడ్ పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ ప్రారంభంచారు విద్యార్థులతో కలిసి నాయకులు అధికారులు కబడి అడారు తాసిల్దార్ నరేష్ స్థానిక ఎస్సై పోచయ్య వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా సంగమేశ్వర్ మాజీకో ఆప్షన్ చోటుమియా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిరెడ్డి నర్సింలు సునిల్ ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్ తదిలరులు ఉన్నారు.

# జాతీయ మెగా లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం నాడు పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల తేది 01 నుండి 14 డిసెంబర్ 2024 వరకు జరుగుతున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్ ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నమోదైన రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంట అన్ని కేసులలో ఇరు వర్గాలు రాజీ పడేలా వారికి గైడ్ చేయాలని ఎస్.హెచ్ ఓలకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబందించి బాదితులు కోల్పొయిన హోల్ చేయబడిన డబ్బు తిరిగి బాదితులకు చేరే విధంగా సంబందిత బ్యాంక్ అదికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకూడదన్నారు. రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ పడవలసిందిగా సూచించారు. ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్, డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి డి4సి ఇన్స్పెక్టర్ రవి, ఎస్ బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అదికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 వున్నాయి.అనంతరం ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ గారి ద్వారా 03 నెలలు లెసెన్సు రద్దు చేయడం మరియు అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది .. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని ఏసిపి తెలియజేసారు.ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రం లోని నిరుపేదలు ములుగు జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీద వారు నిరుపేదలు గత 20 నుండి 30 సంవత్సరాలుగా కిరాయి ఇంటిలో నివసిస్తున్నారని కనీసం ఇంటి అద్దె కట్టే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. అర్హులైన నిరుపేదలకు కనీసం ఇంటి స్థలం ఇచ్చినచో కనీసం గుడిసె యిన వేసుకొని జీవనం కొనసాగిస్తారని ముంజల అన్నారు. అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ కలెక్టర్ కార్యాలయం ముందు మాట్లాడుతూ అన్నారు. 121 చదరపు గజాలు ఇంటి స్థలం ఇస్తే సరిపోతుందని ఆయన అన్నారు. సామాన్య బీద ప్రజలకు గొంతెమ్మ కోరికలు ఏమి లేవని ప్రభుత్వ భూమి చూపించిన ములుగు పట్టణంలో అర్హులైన నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తారని తెలిపారు. కనీసం ఉండడానికి ఇంటి స్థలం ఇల్లు ఉండాలని ప్రభుత్వం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలను మోంసం చేసిందని,ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన నిరుపేదలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, గద్దల లక్ష్మి , మున్ని, సరోజన, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఇథనాల్ కంపెనీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండలంలో నూతనంగా చేపట్టిన ఇథనాల్ కంపెనీ నిర్మాణ అనుమతులను తక్షనమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని గుగ్గిళ్ళ,తిమ్మాయిపల్లి,పోతారం,నర్సింహులపల్లి గ్రామాలను సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీ వలన వాతవరణ కాలుష్యమయ్యి ప్రజలు రోగాల బారినపడి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని అన్నారు.తక్షనమే సిద్దిపేట జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజాభిప్రాయాలు తెలుసుకొని దివాలాపూర్‌లో రద్దు చేసిన విధంగా ఇక్కడ సైతం ఇథనాల్ కంపెనీని రద్దు చేయాని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు.లేని యోడల సిపిఎం ఆధ్వర్యంలో రాజాకీయాలకు అతీతంగా ప్రతిపక్ష పార్టీలను,ప్రజా సంఘాలను ప్రాంత గ్రామ ప్రజలను కలుపుకోని ఐక్యంగా పోరాటానికి సిద్దమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి,శశిధర్,పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,ప్రశాంత్,సాయికృష్ణ,ఎల్లయ్య,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను విమర్శించే స్థాయి ఝాన్సీరాణికి లేదు



**ప్రజాపక్షం/కమలాపూర్:** మాజీ సిఎం కేసీఆర్ మద్యం తాగి పడుకోని దీక్ష చేస్తే తెలంగాణ రాలేదని విమర్శించే స్థాయి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ కి లేదని కమలాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు మహమ్మద్ దుర్వేష్ అన్నారు. కమలాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుర్వేష్ మాట్లాడుతూ... సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కమలాపూర్ బస్టాండ్ వద్ద తెలంగాణ ఉద్యమ సమయంలో వీరు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి సోనియా గాంధీ మెడలు వంచి తెలంగాణ తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పదవులు కాపాడుకోవడం కోసం తప్పుడు విమర్శలు చేయడం సాబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆరఎస్ పార్టీ నాయకులు మాట్ల శ్రీధర్, పల్లపు సాంబయ్య, జీడి వెంకటేష్, అకినపల్లి ప్రశాంత్, మాట్ల రాజు, మాట్ల దినేష్, జీడి వినయ్, ఎల్కటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/వేలేరు :** ఆశా కార్యకర్తల సమస్యల సాధనకోసం చలో హైదరాబాద్ కార్యక్రమంలో బాగంగా మంళవారం మండల ఆశావర్కర్ల సంఘం అధ్యక్షురాలు బైరి శోభ ఆద్వర్యంలో బయలు దేరుతున్న సమయంలో మందస్తుగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్సై ఎ సురేష్ తెలిపారు.ఈసంధర్భంగా ఆశావర్కర్ల సంఘం వేలేరు మండలఅధ్యక్షురాలు బైరి శోభ మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీసవేతనముతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలనే ఉద్దేశంతో చలోహైదరాబాద్ వెల్లేక్రమంలో స్థానిక ఎస్సై సురేష్ ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు .రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్రుతం చేస్తామని అన్నారు కార్యక్రమంలో ఎస్సై సురేష్,ట్రైనీ ఎస్సై అర్చన,మండల ఆశాకార్యకర్తలు బైరి శోభ,కత్తి పద్మ,కె మంజుల,ఇట్టబోయిన శాంత,జి స్వప్న,శ్రీలత,సుశీల,ప్రేమ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల వేడుకలు ములుగు మండలాధ్యక్షుడు వీరమల్ల రామస్వామి, ములుగు పట్టణాధ్యక్షుడు ఉప్పుల కోమలల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ములుగు పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిలోని రోగులకు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్ర్ట్ జగదీశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఆర్‌సి ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టేం రాజు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి మనిషికి ప్రాథమిక హక్కులతో పాటు ప్రత్యేకంగా జీవించే హక్కు, ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోడిపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసాచారి, బొచ్చు రాజేందర్, సంయుక్త కార్యదర్శి కూరాకుల బాలకృష్ణ, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, తాడ్వాయి మండలాధ్యక్షుడు ఆలం శ్రీను, ఏటూరునాగారం మండలాధ్యక్షుడు గంపల శివకుమార్, నాయకులు సంజీవయ్య, గణేష్ యాదవ్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టి పిలుపుమేరకు మంగళవారం మండలంలోని దర్దేపల్లి గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన బొబ్బల అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు పసునూరి నవీన్, నాయకులు ఎండీ మదార్, గూడ రాఘవులు, అంజయ్య, మాచర్ల ఎల్లయ్య, సోమన్న, యాకయ్య, ప్రకాశ్, రాంరెడ్డి,కరుణాకర్ రెడ్డి, నారాయణ, వెంకన్న, మురళీధర్‌రావు, దామోదర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ డి పవన్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఆటో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. రాంగ్ రూట్లో ఆటోలు నడపకూడదని డ్రైవర్లు అందరు లైసెన్స్, ఇన్స్‌రెన్స్, వాహన పత్రాలు అన్ని కలిగి ఉండాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లింగారెడ్డి, శ్రవణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్స్ రాజ్‌కుమార్, సూర్యప్రకాశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం ముమ్మాటికీ తెలంగాణ అస్తిత్వంపై దాడే

**ప్రజాపక్షం/కెయుక్యాంపస్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలరాసేలా కాంగ్రెస్ ప్రభుత్వం అతి పెద్ద కుట్ర పన్నిందని, అందుకు తార్కాణమే బతుకమ్మను తెలంగాణ తల్లి నుండి వేరు చేయడం అని బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జి జెట్టి రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ సచివాలయ ఆవరణలో కాంగ్రెస్ తల్లి విగ్రహం మాదిరిగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించి అపచారం చేసిందని అందుకు పరిహారంగా బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వహక అధ్యక్షుడు కేటిఆర్ పిలుపు మేరకు క్యాంపస్ మొదటి గేటు వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి విద్యార్థి నాయకులు క్షీరాభిషేకం చేసారు. అనంతరం రాష్ట్ర విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య, యూనివర్సిటీ బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరూరి రంజిత్ లు మాట్లాడుతూ బతుకమ్మను మాయం చేయడం తెలంగాణ అస్తిత్వంపై దాడేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ శాఖ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇలాంటి రాక్షస పాలన ఎక్కడా చూడలేదు




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** ఇలాంటి రాక్షస పాలన ఎక్కడ చూడలేదని ,ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలపై ప్రజలు తిరగబడడం ఖాయమని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖల మార్పును నిరసిస్తూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆద్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులు పాలభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ తల్లి వద్దురా, తెలంగాణ తల్లి ముద్దురా అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం పై ఎమ్మెల్యే చింతా ప్రబాకర్ ,కాసాల బుచ్చిరెడ్డి ,మామిళ్ల రాజేందర్ మాణిక్యం మందుల వరలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహన్ని చెరుపవచ్చు కాని ప్రజల్లో మొదలిన తెలంగాణ తల్లి రూపాన్ని మాత్రం చెరపలేరు అన్నారు. రాష్టంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడ ఆవిష్కరించారని అంటున్నారు? ఉమ్మడి జిల్లాకు సంబందించి 02062015 నాడు సంగారెడ్డి కలెక్టరేట్ లో అధికారికంగా అప్పటి మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. నిన్న సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ తల్లిని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదు ఎన్నికలు వస్తే తెలంగాణ తల్లిని మూసే విధంగా రూపం ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలుసు ఖాయం బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ ఇప్పుడు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సకాల మర్యాదలతో గాంధీ భవన్‌కు పంపుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కసాల బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం జైపాల్ రెడ్డి ,విజేయందర్ రెడ్డి, మందుల వరలక్ష్మి , మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి ఆర్ వెంకటేశ్వర్లు ,నాగరాజుగౌడ్, మదుసూదన్ రెడ్డి ,మల్కాపూర్, శ్రీదర్‌రెడ్డి ,మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్, చక్రపాణి ,శ్రవణ్ రెడ్డి విటల్ కోడురు రమేష్ రామప్ప శ్రీదర్‌రెడ్డి, నందకిషోర్ ,విష్ణ, అశ్విన్ ,రాజు కసిని శ్రీకాంత్ ఎర్రోల్ల చిన్న, శ్రీకాంత్ రాజేందర్ నాయక్, మోహన్, షకీల్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెసా గ్రామసభ




**ప్రజాపక్షం/ఏటూరునాగారంః** రాంపూర్(అగ్రహార్)లో 1956 సంవత్సరం సర్వే నెంబర్ 150 ఎకరాలలో సాగు చేసుకొంటున్న 61 మంది ఆదివాసీలు సాగు చేసుకుంటున్న వారికి ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని పెసా గ్రామసభ సోమవారం ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు పెసా కోఆర్డినేటర్ కొముురం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం రాంపూర్ గ్రామ కుల పెద్ద ఈసం సారయ్య, సోయం పాపారావు, డ్వాక్రా మహిళా విఓ అధ్యక్షులు ఈసం సౌందర్యల అధ్యక్షత వహించగా పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్ మాజరై మాట్లాడుతూ పెసా చట్టం గ్రామసభల ద్వారా స్వయం నిర్ణయ అధికారం కల్పించిందన్నారు. గ్రామానికి పెసా చట్టం పార్లమెంట్ లాంటిదన్నారు. భారత రాజ్యాంగ హక్కులు చట్టాలు సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవచ్చునన్నారు. గ్రామంలో 313 మంది ఓటర్లు ఉండగా 115 మంది హాజరై 9 ఎజెండా అంశాలపై ఏకగ్రీవంగా తీర్మాణం చేశారని కోఆర్డినేటర్ తెలిపారు. తీర్మాణాలైన 1956 సంవత్సరం నుండి ఆదివాసీలు సాగుచేసుకొంటున్న రెవెన్యూ భూములకు పట్టాలు కల్పించాలని, గోదావరి ఒడ్డున గల కరెంట్ సౌకర్యం కల్పించాలని, పొలంగట్లకు ఎంజిఎన్ఆర్‌జిఈఎస్ ద్వారా రోడ్లు వేయాలని, నల్లబోయిన సమ్మయ్య ఇంటి నుండి తిక్క సంతోష్, చింతలపాడు ఈసం సమ్మయ్య పొలం వరకు, ఉపాధి హామీ పథకం ద్వారా రాంపూర్ గ్రామం నుండి కంతనపెల్లి గ్రామం వరకు రోడ్లు వేయాలన్నారు. రాంపూర్ మామిడి వాగుపై హైలెవెల్ బ్రిడ్జి వేయాలని ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొగ్గం ముత్తయ్య, ఈసం సమ్మయ్య, బట్టు ముత్తయ్య, గ్రామ ప్రత్యేకాధికారి అనిల్ ఏస్‌డిసిడిటిఎంఆర్‌ఓ కార్యాలయం నుండి విఆర్ఏ శంకర్, పంచాయతీ కార్యదర్శి మంజుల, పెసా ఉపాధ్యక్ష, కార్యదర్శులు బొగ్గం శివకుమార్, బట్టు ప్రకాష్, మొబిలైజర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి పోటీలు

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** విద్యార్థులు క్రీడా స్పూర్తిని చాటాలని ఎలకుర్తి మండలం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసులు మాట్లాడారు. గ్రామస్థాయి క్రీడాకారులు వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకత అతిథిగా పాల్గొన్న హనుమకొండ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో 20 క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల చైర్మన్, ఎంపీడీవో ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ఈ మండల స్థాయి పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని చెప్పారు. మొదటి రోజు కబడ్డీ వాలీబాల్ ఖో ఖో, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ , యోగాలు పోటీలు నిర్వహించామని చెప్పారు. మంగళవారం ఈ ఐదు క్రీడలతో పాటు మరో 16 ఆటలలో సెలక్షన్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగత్ సింగ్, సీఐ పులి రమేష్, ఎస్సై రాజ్ కుమార్, కార్మెల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లీజల్, స్పోర్ట్స్ అబ్జర్వర్ పి.వెంకట్. పీడీలు, పీ ఈ టీలు తాళ్లపల్లి రాముడు, భోగి సుధాకర్, జి. ప్రేమ్ ప్రసాద్, ఎం ధనలక్ష్మి , కిరణ్ రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :**వరంగల్ నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధి హసన్ పర్తి మండలం 66వ డివిజన్ లోని హసన్ పర్తి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు చాలా అవసరమన్నారు. విద్యార్థులు మంచి క్రీడా కారులుగా పేరు సంపాదించి గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని, మానసిక, శారీరక ఎదుగుదలకి క్రీడలు చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎంపిడివో ప్రవీణ్ కుమార్, స్థానిక 66వ డి విజన్ కార్పొరేటర్ గురుమూర్తి. శివకుమార్, ఎంపివో కర్ణాకర్ రెడ్డి, మండల స్పోర్ట్స్ ఇంచార్జ్ రమేష్, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్, పి ఈ టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో నిధులు అవకతవకలు

**ప్రజాపక్షం/హత్నూరః** గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శి పల్లె బాలరాజు, పై పలు ఆరోపణలు చేస్తూ బిజేపి నేత బిట్ల మహేష్ మండిపడ్డారు. మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిట్ల మహేష్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాల కోసం తదితర పత్రాలకు ఆర్జీలు పెట్టుకున్న అధికారం అండగా పెట్టుకొని లంచాలకు పాల్పడుతున్నాడని అరోపణలు చేశారు. గ్రామ పంచాయతీలోని ఎంబి రికార్డులను అవకతవకలను సృష్టిస్తూ సంబందం లేని ఇతరుల వ్యక్తులు ఖాతాలకు డబ్బులు మరలిస్తున్నారని మండిపడ్డారు. గ్రామ కంఠంలోని నిర్మాణ పనులకు అవసరాలను ఆసరాగా చేసుకుని డబ్బులు దండుకున్నట్లు బాదితులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సుమారుగా పంచాయతీ నిదులు 18 లక్షలు ఎంబి రికార్డులు చేస్తూ దుర్వినియోగం చేశాడని అన్నారు. ఈ విషయంపై కార్యదర్శి పల్లె బాలరాజు అవినీతపై గ్రామ పంచాయతీలో నిధుల అవకతవకలపై సంబందిత పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అదికారులు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటేల్ శ్రీశైలం, ధనుంజయ్‌గౌడ్, రాజేష్,కుమ్మరి రమేష్, నాగరత్నం గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఆందోభల తగ్గించుకోవాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** విద్యార్థులు మానసిక ధైర్యం వహిస్తూ ఆందోళన తగ్గించుక కోవాలని మానసిక వైద్యనిపులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులో మారకద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు మానివేసి ఏకాగ్రత చదువుకోని ఉన్నత లక్ష్యాలను చేరాలని సూచించారు. సామాజిక జీవన శైలి పాటించి బయట జంక్ ఫుడ్ తినకుండా ఇంట్లోని ఆహారం తీసుకోవాలని దాంతో ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలు ఏమిటో ప్రతి ఒక్కరూ పాఠశాల ప్రిన్సిపాల్ కు రాసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, ఉపాధ్యాయ బృందం, వైద్య సూపర్వైజర్లు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం సందర్శన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం మంగళవారం సాయంత్రం హైదరాబాదు లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ ఏఎస్ఓ, సిసిఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసి హెచ్ ఆర్ డి ఐ టి అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి. శంకర్, రవి, తదితరులు ఉన్నారు

## ‘డ్రంక్ అండ్ డైవ్’లో పట్టుపడిన వ్యక్తికి ఏడు రోజులు జైలు శిక్ష



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన ఇస్లావత్ మధుకి ఏడు రోజులు జైలు శిక్ష హుస్నాబాద్ కోర్టు విధించిందని మద్దూరు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. మంగళవారం రిలీజ్ చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం మద్దూరు మండలకేంద్రంలో వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన రఘునాథ్‌పల్లి మండలం మూకాళ్ల గట్టు ఆటో డ్రైవర్ ఇస్లావత్ మధును మద్దూరు పోలీసులు పట్టుకుని బ్రీత ఎనలైజర్ తో పరిక్షించగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినట్లు గుర్తిచినట్లు, అతనిపై కేసు నమోదు చేయగా మంగళవారం హుస్నాబాద్ న్యాయమూర్తి ఏ క్రిష్ణ తేజ్ తీర్పునిచ్చారని మద్దూరు ఎస్ఐ తెలిపారు. వాహనాల తనిఖీల్లో అధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన ఇస్లావత్ మధుకి ఏడు రోజులు జైలు శిక్ష విధించారన్నారు.



## రేవంత్ రెడ్డి చిత్రపటానికి హోంగార్డుల క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధిః** భూపాలపల్లి హోంగార్డుల రోజువారి వేతనం 1000 కి పెంపు చేయడంతో పాటు, ప్రమాద వశాత్తు చనిపోతే 5లక్షల ఎక్స్ గ్రేషియా, విక్లీ పరేడ్ అలవెన్స్ ను రూ.200కు పెంచడంతో పాటు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 2025 జనవరి 1 నుంచి హోంగార్డులకు వర్తింప చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెల 6న హోంగార్డుల రైజింగ్ డే సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రం లోని జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో హోంగార్డులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో హోంగార్డు నాయకులు మొగిలి, వెంకటేష్, శ్యాం, సౌమ్య, లాలయ్య, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## సత్వర వైద్య సేవలు అందించాలి : డిఎంహెచ్ శ్రీరాం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఆనారోగ్య పీడితులకు వైద్య సిబ్బంది సత్వర సేవలు అందించాలని నూచించారు. మంగళవారం ఆయన పాపన్నపేట పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది నమయ పాలన పాటించాలని అన్నారు.నబ్ సెంటర్ సిబ్బంది గ్రామీణులకు ఆరోగ్య అవగాహన కల్పించాలని చెప్పారు. హాస్పిటల్లో అన్ని రకాల మందుల అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. వైద్య సిబ్బంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డాక్టర్ ఆహ్మద్ ఆన్వర్, నవీన్, హరిప్రసాద్, సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంచాలని మంగళవారం హైదరాబాదు చలో కమిషనరేట్ కార్యాలయ ముట్టడించడా౦నికి తరలి వెళ్తున్న తరుణంలో ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ నుండి డెలివరీ అయ్యేంతవరకు సేవలందిస్తున్న మాకు ప్రభుత్వం సరైన వేతనం చెల్లించడం లేదని వారు ఆవేదన గురయ్యారు. మాకు న్యాయం చేయాలని కమిషనరేట్ కార్యాలయానికి వెళ్తున్న మమ్మల్ని అరెస్టు చేయడం సబబు కాదని. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గౌరీ, బండారి లక్ష్మి, రేఖ, పావని, పద్మా తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా సర్దార్ పాపన్న విగ్రహాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/రాయపర్తి :** ఊరూరా సర్దార్ పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలని గౌడ సంఘం అధ్యక్షుడు పులి సోమయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కొండూరు గ్రామంలో రాష్ట్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ 67వ వార్షికోత్సవ వేడుకలను కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండా ఆవిష్కరణ గ్రామసభ అధ్యక్షుడు సోమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గీత కార్మికుల సంక్షేమానికి,అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టాలో గత ప్రభుత్వాలకు కూడా వివరించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన గౌడ కులస్తులకు మాత్రం ఎలాంటి లబ్ధి చేకూరలేదని గౌడ కులస్తుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఈ ప్రభుత్వమైనా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులను ఆదుకోవడానికి సేఫ్టీ కిట్లను త్వరగా లబ్ధి దారులకు అందించడమే కాకుండా 5 ఎకరాల ప్రభుత్వ భూమిని గీతకార్మికులకు కేటాయిస్తూ అందులో తాటివనాలను, ఈతవనాలను పెంచేందుకు కృషిచేసినట్లయితే గౌడ కులస్తులు అందరూ జీవనోపాధి పొంది ఆనందంగా వారి కుటుంబాలను పోషించుకుంటారని అన్నారు. చెట్టు నుండి జారి పడి చనిపోయిన గీతకార్మికుడికి కచ్చితంగా 10 లక్షల ఎక్స్‌గ్రేషియను వారం రోజులలోనే అందేలా చూడాలని ప్రభుత్వ కోరా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సొసైటీ కార్యదర్శి మెరుగు విరస్వామితో పాటుగా, గ్రామ అధ్యక్షుడు పులి సోమయ్య, ఉపాధ్యక్షుడు పుల్ల ఏళ్ల గౌడ్, ప్రధాన కార్యదర్శి పంతంగి యాకయ్య గౌడ్, డైరెక్టర్లు పంతంగి వేణు, రాములు, పిచ్చయ్య, యాకయ్య తడితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి :** విద్యార్థులు చదువు తో పాటు క్రీడలపై దృష్టి సారించాలని,క్రీడలతోనే ఉన్నత శిఖరాలకు చేరుతారని మండల ప్రత్యేక అధికారి నాగమణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలను అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులల్లో విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని అన్నారు. క్రీడలు శారీరక ఆ శారీరక ద్రుడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల యుత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, ఎండి ఉస్మాన్, పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, చిర్ర శ్రీధర్, ఎస్కే రఫీ, రామ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ రూపం మార్చడం మూర్ఖత్వం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చుడం మూర్ఖత్వమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రబెల్లి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డి అని ఆయన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుల తీగల దయాకర్ గౌడ్, కొల్లూరి సోమయ్య, జోగు సోమనర్సయ్య, కారుపోతుల బిక్షపతి, బస్వ మల్లేశం, ఏల సుందర్, చింత రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు చలికాలం సందర్భంగా వారికి దయాకర్‌రావు దుప్పట్లు పంపిణి చేశారు.

## తెలంగాణ తల్లి మార్పుపై బిఆర్ఎస్ నిరసన..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామం లో తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగుల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భం గా మాజీ వైస్ ఎంపిపి ఎల్లంతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ బతుకమ్మ తొలగింపును వెనక్కి తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కస్తూరి నర్స య్య, మండల యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.




## బోనగిరి నర్సింహులును పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి నర్సింహులు హైధరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందుతుండగా మంగళవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం అందించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల రమేష్, పార్టీ నాయకులు, తదితరులున్నారు.



## శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం : ధరావత్ సురేష్‌నాయక్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మానసిక, శారీరక ధృడత్వానికి క్రీడలు దోహదపడుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఎం కప్ సందర్భంగా మండల స్థాయి క్రీడలను వారు ప్రారం భించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని క్రీడాకారులకు సూచిం చారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరక్టర అందె యాకయ్య, జిల్లా కార్యదర్శి ధర్మవరపు బిక్షపతి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, రామ్‌నాయక్, మండల ముఖ్య నాయకులు నెమరుగొమ్ముల వెంగళరావు, టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్, ఏఎంసీ డైరక్టర్ బత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు మార్గం రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలు అవసరమే

**ప్రజాపక్షం/పాపన్నపేట :** చదువు తో పాటు క్రీడలు కూడా అవసరమని, మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు వెల్లడించారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేట లో సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 15 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. మూడు రోజులు జరగనున్న ఈ పోటీలలో మొదటి రోజు వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో విష్ణువర్ధన్, తాసిల్దార్ సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పీడీలు రమేష్, నరేష్, మహిపాల్, రాజేందర్, ప్రభాకర్ రూపేందర్, భట్టు రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పంట రాబడికి గోవు ఆధారిత వ్యవసాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో స్థానిక ఎల్లమ్మ దేవాలయం వద్ద కెవికె కృషి విజ్ఞాన కేంద్రం తునికి వారి ఆధ్వర్యం లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారతీయ క్రాయకరనే సదశ్య భాగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి రసాయనాలు లేకుండా భారతీయ ఆవు పేడ, ఆవు మూత్రం ద్వారా రైతులు వ్యవసాయం చేసినట్లయితే పంట రాబడి పెరుగుతుంది అన్నారు. ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని తెలిపారు. కొద్ది కాలంగా రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడినందున మన భూములు బంజారా భూములుగా మారిపోయాయని అన్నారు. ఎక్కువ మోతాదులో ఎరువులు వాడిన కూడా పంటలు సరిగా రావడం లేదు, కాబట్టి రైతులు అప్పుల పాలవుతున్నారు.కాబట్టి ఆవు పేడతో వ్యవసాయం చేసినట్లయితే అధికంగా దిగుబడి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర మూర్తి, సాంబాజి దత్తత్ర నల్కర్, ప్రదీప్ రెడ్డి, రవికుమార్, భార్గవి, శ్రీకాంత్, లక్ష్మా గౌడ్, దేశెట్టి సిద్ధ రాములు, బక్కన గారి లింగం గౌడ్, తీగల శ్రీనివాస్, పంజా మహేందర్, ఎల్లం యాదవ్, వెంకటేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'డ్రంక్ అండ్ డ్రైవ్'లో ఇద్దరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/కొహెడః** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన ఇద్దరికి ఏడు రోజలు జైలు శిక్ష హుస్నాబాద్ కోర్టు విధించిందని కొహెడ ఎస్సై అభిలాష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన మందు బాబులకు హుస్నాబాద్ న్యాయమూర్తి ఏ క్రిష్ణ తేజ్ తీర్పు నిచ్చారని, వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం పది మందిని కొహెడ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారన్నారు. వారిలో ఎనమిది మందికి రూ.12,000జరిమానా విధించారని, చింతల అనిల్ కుమార్, కొహెడ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల ఎల్లయ్యలకుఏడు రోజులు జైలు శిక్ష విధించారన్నారు.

## మండల స్థాయి సిఎం కప్ పోటీలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల స్థాయి ముఖ్య మంత్రి కప్పు ఆటల పోటీలను ప్రారంభించిన అధికారులు, వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మృత్యోదయ పాఠశాల ఆవరణలో మంగళవారం (సీఎం కప్) మండల స్థాయి ముఖ్యమంత్రి కప్పు నామ కరణంతో పిలిచే ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు డిసెంబర్ 10 నుంచి 12 వరకు జరుగుతాయని, ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ, యువతకు అన్నింటి కంటె ఆటల పోటీలు చాలా ముఖ్యమైనవని ఈ పోటీల వల్ల యువత అన్ని వర్గాలను, అన్ని గ్రామాలను, అన్ని ప్రాంతాల యువతతో పరిచయాలు ఏర్పడతాయని, తద్వారా పోటీ పరీక్షలలో పాల్గొని సరైన మార్గంలో పయ నిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యోదయ పాఠశాల కరస్పాండెంట్ చల్ల నాగార్జున రెడ్డి, నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం, ఎంపీడీవో కార్యాల అధికారి దయాకర్, ఉపాధి హామీ ఎపిఓ జాకబ్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాటి ఉద్యమకారులను గుర్తించడం గర్వంగా ఉంది

**ప్రజాపక్షం/నెక్కొండ:** మలీదశా రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులని ప్రభుత్వం గుర్తించడం గర్వకారణంగా ఉందని తెలంగాణ రాష్ట్ర కురుమ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ దయ్యాల శ్రీనివాస్ కురుమ మంగళవారం నెక్కొండ లో విలేకరుల సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ, నిన్న సచివాలయంలో పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావు లకు ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలంతో రూ.కోటి నగదు, తామర పత్రం అందిస్తామని ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనియమన్నారు. ఈ సందర్భంగా గన్ పార్క్ దగ్గర పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావులకు మోటికే చంద్రశేఖర్, పలువురు ఉద్యమకారులు, జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చం, శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కడకంచి వెంకటేష్, కౌడే సమ్మయ్య, మోటికే చంద్రశేఖర్ తదితరులుపాల్గొన్నారు.

## గంజాయి, గుట్కాపై ఉక్కుపాదం మోపండి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా డీసీపీ సందర్శించారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. బాధితుల పట్ల ఫ్రెండ్లీగా ఉండాలని, నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ గ్రామాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, యువత మధ్యానికి దూరంగా ఉండాలన్నారు. బంగారు భవిష్యత్తును వ్యసనాలకు అలవాటు పడి నాశనం చేసుకోవద్దన్నారు. ఎలాంటి సమస్యలున్నా స్థానిక పోలీస్ స్టేషన్‌కి వచ్చి నిర్భయంగా తమ సమస్యలను తెలపాలని ప్రజలు కొరకే పోలీసులు పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, సీఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి, ఏఎస్ఐ రాజయ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోనీ జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో 43వ ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ప్రాంత కార్యసమితి సభ్యులు వేల్పుల రాజ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 75 ఏళ్లుగా ఈ దేశ సంస్కృతిని కాపాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దుతూ, నిత్యం సామాజిక సేవలో ముందుంటూ జాతీయ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తుందని, విద్యార్థులంతా కలిసి జరుపుకునే పండుగ ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు అని , ఈ రాష్ట్ర మహాసభలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, కళశాల ప్రెసిడెంట్ శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం మూర్ఖత్వానికి నిదర్శనం



**ప్రజాపక్షం/రాయపర్తి:** తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర్ఖత్వానికి నిదర్శనమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీ ఆర్, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు మేరకు మంగళవారం మండలంలోని శివరామపురం గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్,మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో సిఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం సీఎం కప్ ఆటల పోటీలను మండల స్పోర్ట్స్ అథారిటీ కమిటీ చైర్మన్ డి రాజేందర్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్లో వాలీబాల్, కోకో, కబడ్డీ ఆటల యందు పోటీ ఉంటుందని అన్నారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొంటారని సూచించారు. ఆటల పోటీల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసము, దేహ దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి, మండల స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఎం పి ఓ విమల, పిడి గ్రేసీ, రజిత, సురేష్, మండల ఇన్చార్జి రమేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ అప్పయ్యకు టిజిఒ నాయకుల అభినందనలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా తరుపున ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఇటీవల డిఎం అండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ అప్పయ్యను కలిసి అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతం చేయడంలో తమ సంఘం పూర్తి సహకారం అందిస్తుంది అని పేర్కొన్నారు. ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడంలో తోడ్పాటును అందించాలని డిఎంహెచ్‌ఓను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ అధికారులు అశోక్ రెడ్డి, ప్రసన్న కుమార్, హనుమకొండ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు జి రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోల రాజేష్ కుమార్, సంఘం బాధ్యులు టి. మాధవరెడ్డి, సతీష్ రెడ్డి, ప్రసన్న కుమార్, వి. అశోక్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీ. వేణు గోపాల్, ఈ అనిల్ కుమార్, మధుసూదన్ రెడ్డి,అనిశెట్టి రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** చాలా కాలంగా కోర్టులో పెండిరగ్‌లో వున్న కేసు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని. మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరసన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నిర్మల్ జిల్లా ఎన్‌హెచ్ఎం ఉద్యోగి భరత్ ఎస్‌టీఎల్ఎస్ సోమవారం ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా భోజన విరామ సమయంలో ఎన్‌హెచ్ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగస్థులు నల్ల బ్యాడ్జీలతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అందులో భాగంగా రంగశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇందులో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేశ్, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదరిశ్శి రామ రాజేష్ ఖన్నా, ఏఐటీయయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేశ్ మాట్లాడుతూ.. ఉద్యోగికి రావల్సిన బెనిఫిట్స్ రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, పీఎఫ్, బకాయిలను ప్రభుత్వం వెంటనే కుటుంబానికి చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని, వచ్చే బెనిఫిట్స్ సాధ్యమైనంత త్వరగా కుటుంబానికి అందేటట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్టు సతీష్‌కుమార్, స్టాఫ్ నర్సులు సుమలత, సుష్మ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రశాంత్, తాళ్లపల్లి జాన్‌పాల్, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఎన్వవర్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఎన్‌హెచ్‌ఆర్‌సిడబ్ల్యూ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థినులకు ఎన్‌హెచ్‌ఆర్‌సిడబ్ల్యూ ఈఓ బాధ్యుడు బొమ్మెర యాదాద్రి, నర్సంపేట ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ నర్మెట యాదగిరిల ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ, విద్యా హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై, మానవ రవాణాపై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేస్తూ వారి యొక్క హక్కులను వినియోగించుకునే విధంగా పలు సూచనలు చేశారు. బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, పాధ్యాయులకు, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఈసీ సభ్యులు కడుదురి హైమ, ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మొగసాని శంకర్, తడుగుల రాజు, పాఠశాల ఉపాధ్యాయురాలు ఏటీపీ ప్రతిభ, భవాని, నాగమణి, రజిత, సుమలత, సంధ్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ రూపం మార్చడం మూర్ఖత్వం



**ప్రజాపక్షం/దేవరుప్పుల :** తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం మూర్ఖత్వమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రబెల్లి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుల తీగల దయాకర్‌గౌడ్, కొల్లూరి సోమయ్య, జోగు సోమనర్సయ్య, కారుపోతుల బిక్షపతి, బస్వ మల్లేశం, ఏల సుందర్, చింత రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్దులకు చలికాలం సందర్భంగా వారికి దయాకర్‌రావు దుప్పట్లు పంపిణి చేశారు.

## ఆశా వర్కర్ల అక్రమ అరె- స్టులను ఖండిస్తున్నాం



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః ఆశా కార్యకర్తల కనీసం వేతనం కావాలనే లక్ష్యంతో సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కోసం బయలుదేరుతున్న ఆశా కార్యకర్తలను అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేసి ములుగు పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం అక్రమం, అన్యాయమని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆశాలు ఇప్పటికే అదనపు డ్యూటీలతోని ఇబ్బందులు పడుతున్నారు. ఫిక్స్‌డ్ సాలరీ కోసం వారు పోరాడుతుంటే వారి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్బంధించడం ఏమిటన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రవర్తించకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఆశా కార్యకర్తలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోడ రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్ర- హానికి క్షీరాభిషేకం





ప్రజాపక్షం/గజ్వేల్: తెలంగాణ తల్లి విగ్రహ మార్పుతో సీఎం రేవంత్ రెడ్డి మూర్ఖత్వం పరాకాష్టకు చేరిందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జుబెర్ పాష విమర్శించారు. గజ్వేల్ లో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తూ హస్తం గుర్తు తల్లిని సెక్రటేరియట్ లో పెట్టి అసలైన తెలంగాణ తల్లికి ద్రోహం చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల తలరాతను మారుస్తానని తెలంగాణ తల్లి రూపాన్ని మార్చినట్లు ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెట్టి ఇక్కడి ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ 14 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు రాజీలేని పోరాటం చేయగా, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా బతుకమ్మ, పాడి పంటలు, రాణి రుద్రమదేవి పోరాటం తదితర గుర్తుకు వచ్చేలా తెలంగాణ తల్లి రూపాన్ని కెసిఆర్ తెలంగాణ భవన్ లో ప్రతిష్టించినట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ అస్తిత్వానికి చిహ్నాలైన వాటిని చెరిపి వేస్తుండడంతో తెలంగాణ తల్లి కంటనీరు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయితే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, మాజీ ఎంపీపీ అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ జ్ఞానం పెంపొందుతుంది



ప్రజాపక్షం/జనగామ టౌన్: వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ జ్ఞానం పెంపొందుతుందని, విద్యార్థులు ఆలోచన పరిజ్ఞానాన్ని అలవరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్‌పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని విజ్ఞానవంతులైన శ్రీనివాస రామానుజన్, సీవీ రామన్, అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆలోచన పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఉండాలన్నారు. సైన్స్‌పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 265 ప్రయోగాలను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ ఉపేందర్, డీసీఈబీ సెక్రటరీ చంద్రబాను, మండల విద్యాధికారులు రాజేందర్, నర్సయ్య, రఘునందన్ రెడ్డి, కళావతి, జానకిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో 80శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలి



ప్రజాపక్షం/జనగామ టౌన్: ఇంటర్‌లో 80శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కళాశాలల అధ్యాపకులతో సమావేశాలను నిర్వహించాలని, ఈ ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన అధ్యాపకులను, ప్రిన్సిపల్స్‌లకు, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, డీఎస్‌డబ్ల్యూడీవో విక్రమ్, ఇంటర్, డిగ్రీకళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో, నిజాయతీగా సేవలు అందించాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన పిసీలు అంకిత భావంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 నెలల బేసిక్ శిక్షణను పూర్తిచేసుకుని జిల్లాకు వచ్చిన పోలీసు కానిస్టేబుల్లతో ఎస్పి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం అనేది నిత్యం ఒత్తిడి తో కూడుకున్న ప్రొఫషన్ అని, ప్రతికూల పరిస్థితులలో కూడా ఉద్యోగం చేయవలసి ఉంటుందని అన్నారు. జిల్లా నుండి పోలీస్ శాఖకు మొత్తం 52 మంది అభ్యర్థులు ఎపికయ్యారని, 6 మంది సివిల్, 46 మంది సాయుధ దళ (ఏఆర్) కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు. పోలీసు శాఖ ప్రధానంగా ప్రజల రక్షణ కోసం పనిచేస్తుందని, పౌరుల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అలాగే శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు దేశంలో గుర్తింపు ఉన్నదని, యూనిఫాంలో నూతన కానిస్టేబుళ్లు చేసే పనులను ప్రజలు గమనిస్తుంటారని, మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ నూతన కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పేదరైతుల ''భూ సమస్యలు పరిష్కరించాలి''



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : పేద రైతులకు భూములు అమ్మిన భూస్వాములు కొందరు భూ రిజిస్ట్రేషన్ సమయంలో రిజిస్ట్రేషన్ చేయకుండా తిరిగి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. మంగళవారం భూ స్వాముల వైఖరిని నిరసిస్తూ మద్దూరు తహశీల్దార్ కార్యాలయం మందు సిపిఐ పార్టీ మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి ఆద్వర్యంలో నిరసన వ్యక్తంచేస్తూ, సమస్యను తహశీల్దార్ దృష్టికి తీసుకవెళ్లినట్లు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అందె అశోక్, సిపిఐ పార్టీ మద్దూరు మండల కార్యదర్శి జంగిలియాదగిరిలు మాట్లాడుతూ.. భూములు అమ్మిన భూస్వాములు రిజిస్ట్రేషన్ సమయంలో అదనంగా డబ్బులు వసూళ్ల కోసం రైతులను బెదిరింపులకు పాల్పడటం అన్యాయంగా ఉందని విమర్శించారు. ఇలా భూములు అమ్మి అదనంగా రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తే ఊరుకోం అని అందె అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్రి భూమయ్య, సిపిఐ నాయకులు కామిడి సురేందర్ రెడ్డి, వంగపల్లి వెంకటయ్య, బొమ్మ రమేష్, కుమార్, పర్శరాములు తదితరులు పాల్గొంన్నారు.

## సిఎం కప్ క్రీడలు ప్రారంభం



ప్రజాపక్షం/తరిగొప్పుల: మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను స్థానిక ఎస్ఐ శ్రీదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, క్రీడలతో శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, మహేందర్, లింగం, పీడీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఆగదు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం కొనసాగింది. సందర్భంగా దీక్షలకు మద్దతు తెలిపి, మాట్లాడారు. 18 ఏళ్లుగా రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వాలు కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వదిలి న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హక్కులు కల్పించాలన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం జరిగేంతవరకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి చాంద్ పాషా, తోకల వేణు, మహిళ అధ్యక్షురాలు చల్ల సునీత, జిల్లా భాద్యులు మల్లికార్జున్, శ్రీనివాస్, హేమ, నరేష్ కుమార్, చంద్రమౌళి, తిరుపతి, ఆసిఫ్, సృజన తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనే- జ్మెంట్ ప్రోటోకాల్ శిక్షణ కార్యక్రమం



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఐడీఓసీలో డీఎంహెచ్వో డాక్టర్ మధుసూదన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో జిల్లా నుండి 140 మంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీం సభ్యులు డాక్టర్ రోహిణి, డాక్టర్ శివప్రసాద్, భాస్కర్ సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హై రిస్క్ ప్రెగ్నెన్సీ సమస్యలు రక్తహీనత, డయాబెటీస్, టీబీ, హెచ్ఐవి, జాండీస్, పీపీఏచ్, ఏపీహెచ్, ఎపిలెప్సీ వంటి జబ్బుల గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.అమ్మ కోసం ఆన్లైన్ యాప్ ద్వారా గర్భిణీల సర్వే, సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పిఓ ఎంసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తలిస్తే చర్యలు తప్పవు



ప్రజాపక్షం/శివ్వంపేట : అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై మధుకర్ రెడ్డి అన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేసి రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రాంతానికి చెందిన ధరావత్ లింగం మండలంలోని గ్రామాలలో తిరుగుతూ తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ ఎక్కువ ధరకు రైస్ మిల్లులకు అమ్ముకుని లాభాలు పొందుతూ వ్యాపారం చేస్తున్నాడని సమాచారం అందుకొని హుటాహుటిన ఉసిరిక పల్లి గ్రామ శివారు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టామని అందులో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యం పట్టుకున్న విషయాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని, సివిల్ సప్లై అధికారులు పంచనామా నిర్వహించి, అవి 11 క్వింటాల్లా రేషన్ బియ్యంగా నిర్ధారించారని ఆయన తెలిపారు. సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ తల్లి గ్రహం మార్పు




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి కానీ తెలంగాణా తల్లుల విగ్రహాలు కాదని, కేవలం చెయ్యి గుర్తు కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేశారని, రజాకార్ల పాలన తరాహలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి లు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి,కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్ కృష్ణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబెర్ అహ్మద్, కౌన్సిలర్ లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మెదక్ మండల అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ మల్లేశం, కిష్టయ్య, ఆంజనేయులు, ఏనుగులరాజు, సంగ శ్రీకాంత్, సాంబశివ రావు, ఎలక్షన్ రెడ్డి, ప్రభాకర్, సాప సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, మహమ్మద్, మోహన్ రాథోడ్, గట్టేష్,రుక్మా చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంకు పటిష్టనిఘా ఏర్పాటు చేయాలి

### ఈవీఎం గోడౌను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈవీఎం గోదాం కుప్రతిష్ట నిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో గోడౌన్ లోని సీసీ కెమెరాలు మరియు భద్రతా పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ అనంతరం లాక్ బుక్‌లో సంతకం చేసి, అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ తనిఖీలో భాగమని, ఈవీఎం గోడౌన్ భద్రతకు ఎల్లప్పుడూ పటిష్ఠ నిఘా ఉండాలని ఆదేశించారు. ప్రత్యేకంగా, సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, గోడౌన్ భద్రతను మరింత బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అబ్బాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు గోదాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభం

### వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్





**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిది :** మెదక్ జిల్లా కేంద్రం పిల్లకొట్యాల్ లో వైద్య మెడికల్ కాలేజ్,క్యాంటీన్,హాస్టల్ ను మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు సోమవారం నుండి ప్రారంభం కానున్నట్టు తెలిపారు. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవతో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్, క్యాంటీన్ మెస్ వసతులు కల్పించడం జరిగిందన్నారు. నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరపున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, సూపరింటెండెంట్ శివ దయాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్‌ను కలసిన సిద్దిపేట ఎంఎల్ఎ హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** కలియుగ ప్రత్యక్షదైవంగా కొలిసే తిరుమల తిరుపతి వెంకటేశ్వరాలయం సిద్దిపేట కోమటి చెరువు ప్రాంతంలో కొలువ తీరునుందని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. మంగళవారం తిరుపతివెళ్లిన హరీష్‌రావు నూతనంగా ఏర్పాటు చేసిన బోర్డు ట్రస్టు చేర్మన్ బిఆర్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట కోమటిచెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తలపెట్టిన వెంకటేశ్వర స్వామి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణం కొరకు సిద్దిపట కోమటిచెరువు ప్రాంతంలో 510 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలోనే టిటిపి ఇంజనీరింగ్ అధికారులు, స్థపతిలు పర్యటించి ఆలయ నిర్మాణ నమూన, డిజైన్‌ను రూపొందించారని చైర్మన్‌కు వివరించారు. తిరుపతివెంకటేశ్వరస్వామి అంటే ప్రజలు ఇష్టదైవంగా, ఇలవేల్పుగా కొలుస్తారని అలాంటి ఆలయాన్ని సిద్దిపేటలో నిర్మించటం గొప్ప అదృష్టమన్నారు. వచ్చే బోర్డు మీటింగ్‌లో సిద్దిపేట వెంకటేశ్వర నిర్మాణంకు ఆమోదం తెలిపి , ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా కోరారు. అందుకు చైర్మన్ బిఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి వెంటనే చీప్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

## గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** గ్రూప్ 2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15,16 తేదిల్లో నిర్వహించే గ్రూఫ్ 2 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ మున్సిపల్ ,ఆరోగ్య శాఖ పంచాయతీ రాజ్ శాఖ , అదికారులతో కలిసి అదనపు కలక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15,16 తేదిల్లో గ్రూప్ 2 పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్దతిలో నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాలను ఎనిమిది రూట్ లుగా విభజించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబందించి ఇన్విజిలేటర్ లు శాఖ పరమైన అధికారులు ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు ఎస్కార్టతో తీసుకెళ్లందుకు ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించినున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబందనల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబందనల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 15,218 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10 నుండి 12.30 వరకు మద్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు డిసెంబర్ 16 వ తారీఖు ఉదయం 10 నుండి 12.30 వరకు ,మద్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్దతిలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచనలు ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని మొబైల్ పోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లనను మూసివేయడం జరగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని టాయిలెట్స్ ,త్రాగునీరు, అన్ని మౌళిక వసతులు కల్పించాలని సంబందిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ,టాయిలెట్స్ ,తాగునీటి వసతి విద్యుత్ పరఫరా అంతరాయం రాకుండా సంబందిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని ఆర్టీసీ అధకారులకు సూచించారు. సమావేశంలో ఈ అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా వైద్యాదికారిని గాయిత్రి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ నాయక్, తహసీల్దార్ దేవదాస్, మున్సిపల్ అదికారులు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మను తొలగించిన సిఎం రేవంత్‌రెడ్డిని చరిత్ర క్షమించదు

* సచివాలయంలో ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి కాదు..కాంగ్రెస్ తల్లి
* తెలంగాణ తల్లిని అవమానించిన రేవంత్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెపుతారు

- ఎంఎల్‌ఎసి దేశపతి శ్రీనివాస్





**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ తల్లిని అవమానపరిచిన అత్యంత దుర్మార్గుడు సిఎం రేవంత్ రెడ్డి అని ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మోడల్ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, బతుకమ్మను తొలగించటంపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నినాదించారు. ఈసందర్భంగా ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతుల కష్టం. వ్యవసాయానికి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మను తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.20 ఏండ్ల కిందటే కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి రూపకల్పన చేశారని, ఆ విషయం కాంగ్రెస్ దుర్మార్గులకు తెలియదని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు తొత్తుగా మారి తెలంగాణ రాకుండ అడ్డుపడించి రేవంత్‌రెడ్డి కాదా ప్రశ్నించారు. కొత్తగా తెలంగాణ ఏర్పడి సిఎంగా కెసిఆర్ అయిన నేపథ్యంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టెందుకు ఎంఎల్‌ఎలు కొనుగోలు చేసేందుకు బ్యాగుబాబ్జిగా రేవంత్‌రెడ్డి అవతారమెత్తిన సంగతి ప్రజలకు తెలుసునన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని కాంగ్రెస్ తల్లి విగ్రహం అని తెలిపారు. చేతిలో జొన్న కర్రపెట్టగానే తెలగాణ తల్లి విగ్రహం కాదనే విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌లు సిఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తుంటే అక్రమ కేసులు బనాయిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ వచ్చాక తెలంగాణ రాష్ట్రానికి పరిమితం కాకుండ ప్రపంచంలో అమెరికా లాంటి దేశాల్లో బతుకమ్మను ఆడుతున్నారని అందుకు గర్వంగా ఉందన్నారు. ఎన్నికల్లో అధికారంలోకి వస్తే బతుకమ్మ పండుగకు రెండు చీరలు ఇస్తానన్న రేవంత్‌రెడ్డి హామీలు ఏమైనాయని ప్రశ్నించారు. రైతుబంధుగోవిందా..బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి తులం బంగారం, గోవిందా అని పాటలు పాడి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లికి కీరీటం ఉంటుందా అని ప్రశ్నించిన రేవంత్‌రెడ్డి కిరీటం పెట్టుకొని బాతం ఎక్కుపట్టిన ఫోటోలకు ఫోజు ఇవ్వలేదా అని ఎద్దేవా చేశారు.కిరీటం ఉన్న దేవుళ్లకు రేవంత్‌రెడ్డి మొక్కటం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి ముమ్మాటికి మాఅందరికి దేవత అన్నారు. బతుకమ్మతో పాటు తెలంగాణ మహిళలను అవమానపర్చి వారి మనోభావాలను దెబ్బతీశారన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని మేళాతాళాలు డప్పు చప్పుళ్లతో గాంధీభవన్‌కు తరలిస్తామని తెలిపారు. ఇప్పటికైన తెలంగాణ ద్రోహిగా మిగిలిపోయిన రేవంత్‌రెడ్డికి సంస్కృతి, సంప్రదాయానికి మోసం చేశారన్నారు. బతుకమ్మను తొలగించిన నిన్ను చరిత్ర క్షమించదని చెప్పారు. తెలంగాణ తల్లి మాది..కాంగ్రెస్ తల్లి మీదా అంటూ నినదిస్తూ హోరెత్తించారు.